కథ

# మనసున మనసై

నీలాంబరి ఇంకా వెక్కి వెక్కి ఏడుస్తూనే ఉంది. ఈ నాలుగు రోజుల్లోనే మనిషి బాగా నీరసించి పోయింది.

ఏడుపు సమస్యలని పరిష్కరించదు. కానీ గుండె బరువు దించుతుంది. అందుకే నీలాంబరి ఏడుస్తున్నంత సేపూ విష్ణుప్రియ మాట్లాడలేదు.

నీలాంబరి కొంచెం తేరుకున్నాక అన్నది విష్ణుప్రియ ''అతని గురించి పెళ్ళికి ముందు మీకేమీ తెలియదా? అతను చెప్పిన ఉద్యోగం నిజమౌనో కాదో కనీసం ఎంక్వయిరీ చెయ్యాలనే ఆలోచనే రాలేదా?''

నీలాంబరి తల అడ్డంగా ఊపింది. ''నేనైతే అతడి ఫొటో చూశాను. మనిషిని కూడా చూడలేదు''

విష్ణుప్రియకి ఒళ్ళు మండిపోయింది. ''ఏ యుగంలో వున్నావు నువ్వు? కనీసం మనిషినైనా చూడకుండా పెళ్ళికెలా వొప్పుకున్నావే'' కోపంగా అంది.

''అవన్నీ అమ్మా, నాన్న చూసుకుంటారు. వాళ్ళకన్నా మంచీ చెడు మనకి మాత్రం ఏం తెలుస్తాయి?''

నీలాంబరి మీద జాలి కలిగింది విష్ణుప్రియకి. ''చూడు నీలూ! ఎంత తల్లిదండ్రులైనా వాళ్ళ ఇష్టాలు నీ ఇష్టాలు కాలేవుగా. పెళ్ళి చేసుకున్న వ్యక్తిని జీవితాంతం భరించేది నువ్వు కనుక అతడి మనస్తత్వం, నీ మనస్తత్వానికి సరిపోతుందో లేదో తెలుసుకోవాల్సిన బాధ్యత నీకు లేదా? పెళ్ళికి ముందు అతనితో కొద్ది సేపు మాట్లాడి అతడి అభిరుచులేమిటో, అతడి ఉద్యోగం గురించో మాట్లాడితే కొంతవరకైనా బాగుండేది'' మృదువుగా అంది.

''నువ్వు చెప్పినట్టుగా పెళ్ళికి ముందర అతని గురించి ఎంక్వైరీ చేసుకునే వాళ్ళమే. నీ మా మామ గారు మా నాన్నకి ఒకప్పటి ఫ్రెండట. ఒకరోజు మా నాన్నకి ఆయన బజార్లో కనబడితే మా నాన్నే ఆయనని ఇంటికి తీసుకొచ్చారు. అప్పట్నుండి ఆయన మా యింటికి వస్తూ పోతూ ఉండేవారు. నేను కూడా ఆయన మా ఇంటికొచ్చినపుడల్లా చాలా సార్లు మాట్లాడాను. ఈ పెళ్ళి ప్రస్తావన కూడా ఆయనే తెచ్చారు. వాళ్ళబ్బాయి హైదరాబాద్‌లో ఓ పెద్ద పేరున్న కంపెనీలో మంచి పొస్టులో ఉన్నాడనీ, నన్ను వాళ్ళబ్బాయికి చేసుకోవాలనుందనీ చెప్పారు. పెద్దాయన, పైగా నాన్న ఫ్రెండు కూడా అవడంతో ఆయన అబద్ధం చెప్తాడని మేం అనుకోలేదు. అందుకే వాళ్ళు చెప్పేది నిజమౌనో కాదో నిర్ధారించుకోవాలనే ఊహే మాకు రాలేదు.''

''సరే జరిగిందేదో జరిగిపోయింది. అదొక పీడ కల అనుకో. ఇక ముందు ఏం చేయాలో నిశ్చయించుకున్నావా?''

''నా జీవితం సర్వనాశనం అయింది. ఇప్పుడు ఇంక చేయడానికి ఏముంది? బతికినన్నాళ్ళూ కుమిలిపోతూ బతకడం... లేకపోతే చావడం'' నీలాంబరి కళ్ళు మళ్ళీ నీటితో నిండిపోయాయి.

''ఊరుకో నీలూ...చావు సమస్యలకి పరిష్కారం కాదు. ఇక కుమిలిపోతూ బతకాల్సిన ఖర్మ లేదు నీకు. ఎందుకంటే జీవితమంటే సవాళ్ళను స్వీకరించడం అని అర్థం కనుక. సమస్య ఎంత జటిలమైనదైనా దాన్ని ఓ సవాల్‌గా తీసుకొని ప్రయత్నించినపుడే ఆ సమస్యని అధిగమించ గలుగుతావు. అయినా ఇప్పుడేమైందని? సజావుగా సాగిపోతున్న జీవిత ప్రయాణంలో చిన్న యాక్సిడెంట్ అంతే..''

నీలాంబరిని ఓదార్చడానికి ఆ మాట అన్నదేకానీ ఆమెకి వచ్చిన కష్టం తీవ్రత తనకి తెలుసు. కానీ... ఎంత పెద్ద సమస్యనైనా భూతద్దంలో చూపి దాన్ని ఇంకా జటిలం చెయ్యడం ఆమెకి ఇష్టం లేదు. అందుకే సమస్యని తేలిక చేసినట్టు మాట్లాడింది.

''ఈ సంగతి తెలిసిన దగ్గర్నుండి కడుపునిండా తిండి కూడా తింటల్లేదమ్మా. దాన్ని చూస్తే అదేమైపోతుందోనని భయంగా ఉంది'' లోపల్నించి వస్తూ అన్నాడు నీలాంబరి తండ్రి విశ్వనాథం.

''అసలు జరిగిందేంటో చెప్పండి అంకుల్'' అన్నది విష్ణుప్రియ.

''ఏం చెప్పమంటావమ్మా ఆ సంఘటన తలుచుకుంటేనే గుండె దడ దడలాడుతోంది. ఓ వారం రోజుల క్రితం పనిబడి హైదరాబాద్ వెళ్ళానమ్మా. ఓసారి అల్లుడిని చూద్దామని అతడు పనిచేస్తున్నాడని చెప్పిన కంపెనీకి వెళ్ళాను. ఎకౌంట్స్ ఆఫీసర్ మోహన్‌రావు కావాలని అడిగానమ్మా. అక్కడ ఆ పేరుగల వాళ్ళెవరూ పనిచేయట్లేదని చెప్పారు. మొదట నేను నమ్మలేదు. కానీ తర్వాత ఎంక్వైరీ చేస్తే తెలిసింది, మా అల్లుడు ఉద్యోగం అబద్ధమని.''

''మరి మీ అల్లుడిని నిలదియ్య లేదా''

''అదీ అయింది తల్లీ''

''ఏమన్నాడు?''

''తను చేసింది తప్పేనని ఒప్పుకున్నాడు. చేసిన తప్పుకి క్షమించమన్నాడు''

''చేసిన తప్పుని ఒప్పుకుంటే సరిపోతుందా అంకుల్? అందువల్ల ఓ ఆడపిల్ల జీవితం అన్యాయమైపోతుందని తెలిసీ ఎందుకు తప్పు చేసాడో నిలదీయవలసింది'' ఆవేశంగా అంది విష్ణుప్రియ.

''నువ్వడిగినట్టే అడిగా తల్లీ. అతడు ఏమన్నాడో తెలుసా? తను తీసుకున్న కట్నంతో బిజినెస్ చేస్తాడట. నిరుద్యోగినంటే పిల్లనివ్వరని ఉద్యోగం చేస్తున్నానని చెప్పమన్నాట్ట వాళ్ళ నాన్నతో. తను బిజినెస్‌లో నిలదొక్కుకునే వరకూ అమ్మాయిని మాతోటే ఉండమన్నాడు. చూస్తూ చూస్తూ లక్ష రూపాయలు వాడి చేతిలో పోశాను'' విశ్వనాథం కండువాతో కళ్ళు తుడుచుకున్నాడు.

''ఓహో, అమాయకులైన ఆడపిల్లల్నీ, వాళ్ళ తల్లిదండ్రుల్నీ మోసం చేయడానికి ఇదొక టెక్నిక్ కాబోలు. ఇంతకీ ఈ ఊళ్ళోనే ఉన్నాడన్నారుగా మీ ఫ్రెండు, ఆ పెద్దాయన్ని నాలుగు దులిపేయాల్సింది''

''జరిగింది జరిగిపోయాక ఎవర్నని మాత్రం ఏం లాభం తల్లీ? అయినా ఇది డబ్బుకోసం తండ్రీకొడుకులు ఆడిన నాటకం. నా మిత్రుడు ఇంత ద్రోహం చేస్తాడని అనుకోలేదు. అయినా ఎవర్నని ఏం లాభం? దాని రాత అలా ఉంది అలా జరిగింది అనుకుంటే అదో ఊరట మనసుకి'' బాధగా నిట్టూర్చాడు విశ్వనాథం.

''ఇలాంటి వాళ్ళని తేలిగ్గా ఒదిలిపెట్టకూడదు.



ఇది వరకూ ఇలాగే ఓ ప్రబుద్ధుడు తా ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ అని నకిలీ సర్టిఫికెట్స్ చూపి బోల్డంత కట్నం డిమాండ్ చేసి ఓ మంత్రిగారినే వె సం చెయ్యాలని చూశాడు. తీరా పెళ్ళి జరిగే సమయానికి ఆయనకెవరో ఫోన్ చేసి నిజం చెప్పారుట. ఇలాటి సంఘటనల గురించి వింటున్నా, చూస్తున్నా కూడా ఇంకా చదువు పూర్తికాకుండానే ఆడపిల్లకి పెళ్ళి చేసి పంపించడానికి తొందరపడిపోతారెందుకు?''

''ఎంత చదివినా ఆడపిల్ల అన్నాక పెళ్ళి చేసి పంపక తప్పదు కదమ్మా. ఆ పెళ్ళేదో త్వరగా చేసేస్తే మా బరువు బాధ్యతలు తీరిపోతాయని మా తొందర మాకుంటుం దిగా.''

''అక్కడే మీరు పొరబడుతున్నారంకుల్, ఆడపిల్ల అయినా మగపిల్లాడైనా మొదటూగా జీవితంలో స్వావలంబన సాధించాకే పెళ్ళి చేసుకోవాలి. తన జీవితాన్ని నిర్దేశించుకొనే కెపాసిటీ వచ్చాకే పెళ్ళిమాట తలపెట్టాలి. అపుడు ఒకవేళ వారి సంసార జీవితాల్లో ఎటువంటి ఒడిదుడుకులొచ్చినా తట్టుకో గలిగే ధైర్యం వస్తుంది వారికి''

''జరిగింది జరిగిపోయాక అందరూ ఇలాగే ఉపన్యాసాలిస్తారు. అలా తొందరపడి ఎందుకు పెళ్ళి చేసారు? ఇలా ఎందుకు చేయలేదూ అంటారు. అసలు వాళ్ళు మోసం చేస్తారని మేమేమన్నా కలగన్నామా? నా పరిస్థితి నీకు వస్తే నువ్వు మాత్రం ఏం చెయ్యగలవు?'' ఉక్రోషంగా అంది నీలాంబరి.

విష్ణుప్రియకి నవ్వొచ్చింది. ''నీలాటి పరిస్థితి నాకు రాదు. ఎందుకంటే తల్లీదండ్రీ వెదికి తెచ్చిన ఓ ముక్కూ మొహం తెలియని వాడిని నేను భర్తగా అంగీకరించను కనుక''

''మరేం చేస్తావేంటి?''

''నేను చేసుకోవాలనుకున్న మనిషితో మొదట పరియం పెంచుకుంటా. అతని స్వభావం, అలవాట్లూ అన్నీ స్టడీ చేసి అతడు నాకు సూట్ అవుతాడనుకుంటే పెళ్ళి చేసుకుంటా లేకపోతే మానేస్తా''

''ఒకవేళ అతడు మంచివాడిగా నటించాడనుకో. అలా మంచితనం నటించిన ఓ మోసగాడిని పెళ్ళి చేసుకున్నాక తెలిసిందనుకో అతని మంచితనమంతా నటనని..''

''నిజమే..ఒకవేళ నువ్వు చెప్పినట్టే కనక జరిగితే వాడిమీద కేసు పెట్టి జైలుకి పంపిస్తా'' అన్నది విష్ణుప్రియ.

''అందువలన పోయేది నీ పరువే. తరువాత నీ

**ఆదుర్తి బాల**

జీవితం ఏమౌతుందో ఆలోచించు. మాటలు చెప్పడం కాదు''

''పిచ్చి నీలూ... నా పరువు పోవడం కాదు. ముందు వాడు చేసిన మోసం అందరికీ తెలుస్తుంది. నేను వాడితో ఎలా కాపురం చెయ్యను. వాడు మోస గాడని తెలిసిన ఏ ఆడదీ వాడితో పెళ్ళికి ఒప్పుకోదు. అప్పుడు వాడి జీవితం మాత్రం బాగుంటుందా? ముల్లు, అరిటాకు సామె తల రోజులు వెళ్ళిపో యాయి.''

తనవంకే ఆశ్చర్యంగా చూస్తున్న నీలాంబరి భుజం మీద చెయ్యేస్తూ ఆప్యాయంగా అన్నది విష్ణుప్రియ. ''చూడు నీలూ..ఎట్టి పరిస్థితులలోనూ మనిషి కోల్పోకూడనిది ఏమిటో తెలుసా, పట్టుదల, ఆత్మవిశ్వాసం. ఈ రెంటి సాయంతో ఎటువంటి ప్రతికూల పరిస్థితులలోనైనా మనం నిలదొక్కుకో గలం.''

''మనిద్దరం ఒకే వయసు వాళ్ళం. కానీ నీకింత మెంటల్ మెచ్యూరిటీ ఎలా వచ్చింది? నా ఊహకైనా రాని విషయాలు నువ్వెలా చెప్పగలుగుతున్నావు?'' అమాయకంగా అంది నీలాంబరి.

చిన్నగా నవ్వుతూ అన్నది విష్ణుప్రియ ''నేను పరిస్థితుల్ని చదువుతాను. మనుషుల్ని చదువుతాను. ఏ సమస్యకైనా పరిష్కారమేమిటా అని ఆలోచిస్తాను. నీలా గిరిగీసుకొని ఎవరెలా పోతే నాకేంటిలే అని ముక్కు మూసుకోను. అసలు నువ్వు ఇలా ఉండడానికి కారణం మీ అమ్మా నాన్నలే.''

''వాళ్ళేం చేశారు?'' ఆశ్చర్యంగా అంది నీలాంబరి.


''వాళ్ళు... లోకమంటే ఏమిటో తెలీకుండా పెంచారు నిన్ను. నీ సంగతే ఆలోచించు. చిన్నప్పట్నుంచీ నీ చిన్న చిన్న అవసరాలన్నీ కూడా వాళ్ళే తీర్చారు. కనీసం నువ్వెప్పుడైనా రబ్బరుగానీ, పెన్సిలుకానీ కొనుక్కున్నావా? నీ కాలేజీ ఫీజు కూడా మీ నాన్నో, మీ అన్నయ్యో కట్టేవాళ్ళు. నీ పనులు కూడా నిన్ను చేసుకోనివ్వలేదు. అఫ్‌కోర్స్ నువ్వొక్కత్తివే కూతురని గారాబం ఉండచ్చు. నీ ఆ గారాబం వల్ల ప్రతి విషయానికీ వాళ్ళ మీద ఆధారపడేటట్టు చేసుకున్నారు వాళ్ళు. నిజం చెప్పు నువ్వు కట్టుకునే చీరలు కూడా మీ అమ్మే కొని తెస్తుంది కానీ ఇప్పుడు నీకు ఓ అభిరుచి అంటూ ఉన్నదా? అన్నిటికీ అమ్మా, నాన్నల ఇష్టం అంటావు. కానీ నీకంటూ ఓ స్వంత ఆలోచన, వ్యక్తిత్వం లేకుండా చేసుకున్నావు.''

మళ్ళీ విష్ణుప్రియే అన్నది, ''చూడు నీలూ మనిషి ఎదగాలంటే సొంత వ్యక్తిత్వం ఉండాలి. మానసిక పరిణతి పొందాలి. మానసికంగా పరిణతి పొందే కొద్దీ సమస్యలని పరిష్కరించే నేర్పు వస్తుంది. కొత్తగా స్కూల్లో చేరే పిల్లాడికి స్కూలుకెళ్ళడమే ఓ పెద్ద సమస్య. కానీ వాడే పెద్దయ్యాక తను చిన్నప్పుడు స్కూలుకెళ్ళడానికి ఏడ్చే వాడినని తలుచుకొని నవ్వుకుంటాడు. ఎందుకంటే మనిషి పెద్దవాడయ్యే కొద్దీ మెంటల్ మెచ్యూరిటీ వస్తుంది. గనక చిన్నప్పుడు పెద్దదిగా తోచిన సమస్య మనిషి పెద్దయ్యాక చాలా చిన్నదిగా అనిపిస్తుంది. ఆ కోణంలో ఆలోచిస్తే మానసికంగా ఎదిగినకొద్దీ ఎంతటి సమస్య అయినా మనిషిని అంతగా వేధించదు.''

## పూజా బాత్రా తెలివి

...నుకుంటాంగానీ, ఒకరికి ఇద్దరు ప్రియులు ...పల్సరీగా వుండాలండీ! ఎందుకంటే ఒకరు ...సినా మరొకరుంటారు కదా! అందుకే ఆమధ్య ...క్టర్ ప్రియదర్శన్‌తో క్రేజీగా తిరిగాను. ఎందుకైనా మంచిదని ఇప్పుడు మోడల్ ఆర్యన్‌తోనూ ...గుతున్నాను. చూశారా! నా తెలివి- అంటూ తనే అందరికీ చెప్పుకొస్తోంది పూజాబాత్రా. ఇదేం టాలెంటో మరి!

-విరజ



నీలాంబరికి తేరుకున్నట్టయింది ''నీ అనాలసిస్ బాగానే ఉన్నది. ఇప్పుడు నాకు ఏదైనా చెయ్యాలనిపిస్తోంది. ఇన్నాళ్ళూ అనవసరంగా బాధపడి నా టైం వేస్ట్ చేసుకున్నాను. విష్ణూ నీకన్నా నాకు ఆప్తులెవరున్నారే? ఇప్పుడు నాకేదైనా వ్యాపకం కావాలి. చెప్పవే నన్నేం చెయ్యమంటావు?''

''చూడు నీలూ ఇప్పుడు నువ్వు చెయ్యాల్సింది అల్లా చదువుమీద దృష్టి పెట్టి శ్రద్ధగా చదువుకోవడం. బాగా చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించు. ఆ తర్వాత నీకు నచ్చిన వాడిని చేసుకో''

విష్ణుప్రియ ఉపదేశాన్ని అర్జునుడు కృష్ణుడి గీతోపదేశాన్ని విన్నంత శ్రద్ధగా వింది నీలాంబరి. పట్టుదలతోటే కష్టపడి చదువుకొని మంచి మార్కులతో డిగ్రీ పాసయ్యింది. ఆ తర్వాత బ్యాంక్ టెస్టులు రాసి అందులో సెలెక్టయి ప్రస్తుతం ఓ బ్యాంక్‌లో ప్రొబెషనరీ ఆఫీసర్‌గా పని చేస్తోంది. విష్ణుప్రియ కాలేజీ లెక్చరర్‌గా ఇంకో ఊళ్ళో జాబ్ చేస్తోంది.

★★★

''నీలాంబరిగారూ''

చేస్తున్న పని ఆపి ఏమిటన్నట్టు చూసింది నీలాంబరి అతని వంక

''మీతో కొంచెం మాట్లాడాలి'' తటపటాయిస్తున్నట్టు అన్నాడు కృష్ణసాగర్.

అతడు ఆఫీసులో నీలాంబరి కొలీగ్.

కనుబొమలు ముడివేసి ప్రశ్నార్థకంగా చూసింది నీలాంబరి.

''ఇక్కడ కాదు ఆఫీసు అవర్సు అయిపోయాక అలా బైటకెళ్ళి మాట్లాడుకుందాం. ఓ అరగంట నాకోసం స్పేర్ చెయ్యగలరా'' అభ్యర్థిస్తున్నట్టు అన్నాడు.

అతడి ప్రవర్తన కొద్ది రోజులుగా గమనిస్తున్న నీలాంబరి అతడు మాట్లాడబోయేదేమిటో కొంత వరకూ ఊహించింది.

''అలాగే లెండి'' అన్నది సాలోచనగా.

★★★

నీలాంబరి అతనితో కలిసి టాంక్‌బండ్ మీద నడుస్తోంది.

హుస్సేన్‌సాగర్ మీద నుండి వచ్చే గాలి చల్లగా హాయిగా తగుల్తోంది. పడమటి దిక్కుకి జారిపోతున్న సూర్యుడు మెరుగుపట్టిన వెండి పళ్ళెంలా ఉన్నాడు.

''ఇక్కడ కూర్చుందామా'' కొంచెం దూరం నడిచాక అన్నాడు క్రిష్ణసాగర్.

ఇద్దరూ అక్కడున్న సిమెంట్ బెంచీమీద కూర్చున్నారు.

''పెళ్ళి మీద మీ అభిప్రాయం?'' అన్నాడు క్రిష్ణసాగర్.

''మనకంటూ ఓ మనిషిని మిగుల్చుకోవాలంటే మాత్రం పెళ్ళి ముఖ్యమే.''

''మరి మీకంటూ ఓ మనిషి ద... కాదా'' నవ్వుతూ అడిగాడు క్రిష్ణసాగర్.

''.....''

''చెప్పండి నీలాంబరి గారూ...ఇంతవరకూ మీరు పెళ్ళెందుకు చేసుకోలేదు.''

''అది నా స్వ విషయం''

''సెరె..మీ సొంత విషయ ఙ
అడగను కానీ నా సొంత విషం ం
చెప్తాను పోనీ అదైనా వింటారా''

ఏమిటన్నట్టు చూసింది నీ ం
బరి.

ఈమె కళ్ళతో మాట్లాడ్డం త తే
నోటితో మాట్లాడదు కాబోలు ( మ
కున్నాడు క్రిష్ణసాగర్.

''ఐ లవ్ యూ నీలాంబరిగా ం.
మీరు అనుమతిస్తే మిమ్మల్ని ళ్ళి
చేసుకుందామనుకుంటున్నాను''

నీలాంబరి ఉలిక్కిపడలేదు. మ
ఊహించినట్టే అతడు పెళ్ళి విషం ం కదిపాడు. తన
గతం వింటే బహుశా మనసు మార్చుకుంటా
డేమో..

''ఏదో ఆలోచిస్తున్నట్టున్నా ..'' క్రిష్ణసాగర్
మాటలకి బరువుగా నిట్టూర్చింది లాంబరి.

''నా గతం వింటే మీ అభి యం మారిపో
వచ్చు. ఎందుకంటే నాకిదివరకే పె యింది.''

''నాకు తెలుసు నేను కోరుకు ది మిమ్మల్ని. మీ
గతాన్ని కాదు'' చాలా సహజంగా న్నాడు క్రిష్ణసాగర్.

నీలాంబరి ఆశ్చర్యంగా చూసి ె అతని వంక.

''నాకెలా తెలుసనా మీ సందే ం? నాకు విష్ణు
ప్రియ మీ గురించి అంతా చెప్పి ది.
తను నాకు పిన్ని కూతురౌతుంది.

ఆనందానికీ, ఉద్వేగాని
మించిన భావమేదో కమ్ముకుం
నీలాంబరిని.

కానీ అది ఒక క్షణం మాత్రమే
మరుక్షణం ఏదో ఆలోచన వచ్చి
దానిలా అన్నది. ''మీరు కో
కుంటే నాకన్నా గొప్ప సంబంధా
వస్తాయి. కానీ మీరు నన్నే కోరు
డానికి కారణం కేవలం నా స్థి
చూసి జాలిపడడమని అను
వచ్చా?''

''మీ ఊహ కరక్టు కాదు నీల
బరిగారు. ఐనా ఇతరులు మిమ్మ
చూసి జాలిపడే స్థితిలో ఉన్నా
మీరనుకుంటున్నారా? మిమ్మ
మీరే ఎందుకలా కించపరచుక
టారు? ఆత్మన్యూనత ఆత్మహ త్యతో
సమానం. సరే ఆ విషయం పిలేయండి. నేను
మిమ్మల్ని మొదటి చూపులోనే మించాను. ఇప్పు
డైనా మీక్కూడా నేనంటే ఇష్టమై తే మన పెళ్ళి జరు
గుతుంది. లేకపోతే ఇక ఈ విషయం ఇక్కడితో మర్చి
పొండి.''


కృష్ణసాగరంటే నీలాంబరికి త్యేకమైన అభిమా
నమేమీ లేదు. అలాగని అయిష్టం కూడా లేదు. కానీ
చాలామంది మగవాళ్ళలాగా తనని కాంక్షగా
చూడ ు. అతని చేష్టలలో కూడా వెకిలితనం
ఉండ . తనకి తెలిసినంత వరకూ అతడు జంటిల్
మానే.


'' బ్బా మళ్ళీ మీరు ఆలోచనలోకెళ్ళి
పోయా రా..''

సా ర్ మాటలకి ఈ లోకంలోకొచ్చింది నీలాం
బరి.

'' కొ్ంచెం టైం కావాలి. ఆలోచించుకుని
చెప్తా ''

'' రే నిదానంగా ఆలోచించుకునే చెప్పండి. మరి
వెడద ా ఇంక'' లేస్తూ అన్నాడు క్రిష్ణసాగర్.



## గోవిందా విచారం

'గదర్' సినిమా హిట్ వలన ఇండస్ట్రీ అంతా సంతోషిస్తోంటే గోవిందా మాత్రం బాధపడుతున్నాడట. ఎందుకంటే 'గదర్'లో హీరోగా అసలు తను బుక్ కావలసిందట. డేట్స్ ప్రాబ్లం కారణంగా ఆ సినిమా వదులుకున్నాడు. ఇప్పుడది కాస్తా హిట్ అయి కూర్చుంది. ఆ క్రెడిట్ అంతా సన్నీకి దక్కింది మరి!

అంతే మరి! కొన్నిసార్లు బ్యాడ్‌లక్ ఫ్రంట యితే ఇంతే గతి!

-విరజ

★★★

రాత్రి భోజనాలయ్యాక టేప్ రికార్డర్‌లో తనకిష్టమైన పాత సినిమా పాటలు వింటూ మంచం మీద పడుకుంది నీలాంబరి.

పక్క గదిలో అన్నా, వదినా కబుర్లు చెప్పుకుంటున్నారు కాబోలు. అప్పుడప్పుడూ నవ్వులు వినిపిస్తున్నాయి. ఇపుడు వారికి ప్రపంచంతో పనిలేదు. తీయని అనుభూతుల్ని పంచుకొని ఒకరి కోసం ఒకరున్నారన్న భరోసాతో హాయిగా నిద్రపోతారు.

మరి తనతో జీవితానందాన్ని పంచుకునేందుకు ఎవరున్నారు? పగలంతా ఆఫీసుపని. అదో యాంత్రిక జీవితం. తరువాత రాత్రిళ్ళు వేధించే ఒంటరితనం. తనకీ అందరూ ఉన్నారు. అమ్మా, నాన్న, అన్న, వదినా...

కానీ వారెవరూ తనకి జీవితాంతం తోడు రారు. ఇందరు ఆప్తులు తన చుట్టూ ఉన్నా ఏదో అసంతృప్తి ఎందుకు తనకి? ఏదో తీరని వెలితి ఎందుకిలా బాధిస్తోంది తనని?

బహుశా తనకి తెలీకుండానే తను తన కోసమే నిలిచే ఓ తోడు కావాలనుకుంటోందా? కావచ్చు.

నిజమే తనకంటూ ఓ మనిషి ఉంటే అపుడీ వెలితి, అసంతృప్తి ఏవీ ఉండవు. ఆ తోడుగా నిలిచే వ్యక్తి సాగర్ ఎందుకు కాకూడదు?

ఆమెకి క్రిష్ణసాగర్ గుర్తొచ్చాడు.

ఆత్మీయతని వర్షించే ఆ కళ్ళూ, సంస్కారం నిండిన అతడి వ్యక్తిత్వం అన్నీ తనకి నచ్చాయి.

తను ఇదివరకటిలా అమాయకురాలు కాదు. స్వావలంబన సాధించింది. అన్నిటా స్వతంత్రురాలైంది. తనక్కాబోయే భర్త విషయంలో కూడా మంచీ చెడూ ఆలోచించి తనే నిర్ణయించుకునే స్థితికి వచ్చింది. ఈనాటి స్త్రీకి ప్రతీకగా నిలిచింది.

రేపే సాగర్‌కి తన అంగీకారం తెలియచేయాలి అనుకుంది నీలాంబరి. అప్రయత్నంగా కిటికీలోంచి ఆకాశం వంక చూసింది నీలాంబరి.

అప్పటివరకూ నల్లటి మేఘాలలో చిక్కుకున్న చందమామ ఆ చిక్కుని విడిపించుకొని పూర్ణచంద్రుడిలా వచ్చి తనని చూసి నవ్వినట్లైంది.

''మనసున మనసై..బ్రతుకున బ్రతుకై..'' ఘంటసాల మధురగీతం మధురంగా నీలాంబరి హృదయాన్ని తాకింది. ★